## నిందితుడికి 20 ఏండ్ల జైలు శిక్ష

యాచారం, నవంబర్14:బాలికపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ.30 వేల జరిమానా విధిస్తూ మంగళవారం ఎల్బీనగర్ జిల్లా కోర్టు స్పెషల్ సెషన్స్ జడ్జి తీర్పు వెల్లడించింది. పోలీసుల కథనం ప్రకారం.. నల్లవెల్లి తండాకు చెందిన రమావత్ లక్పతి కుమారుడు రమావత్ చందర్ అలియాస్ చందు (23) ఓ బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు రేప్ అండ్ పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. కాగా ఎల్బీనగర్ జిల్లా కోర్టు స్పెషల్ సెషన్స్ జడ్జి నిందితుడికి 20 ఏండ్ల జైలు శిక్ష, రూ.30 వేల జరిమానా విధించడంతో పాటు బాధితురాలికి రూ. లక్ష పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు.

**PUBLIC NOTICE**

Date:14-11-2023

That the General Public is hereby informed that my client Smt. V. Manjula @ Pulipati Laxmi W/o Pulipati Narsimulu, age: 47 years, Occ: Housewife R/o H.No. 4-148, Main Road, Shadnagar town, Farooq nagar Mandal, Ranga Reddy Dist., Telangana hereby State that my name as per S.S.C School Record is V. Manjula D/o Narsaiah, but after marraige my name recorded in Andhar Card is Pulipati Laxmi. It is hereby declare that V. MANJULA and Pulipati Laxmi names belong's to one person and it any thing arises cantraversy my client shall be Responsble personally.

**E.NARSIMULU** B.Com, LL.B., (OSM)
**ADVOCATE / NOTARY**
**Appointed by Govt. of T.S. INDIA**
**# 3-149, Laxmi Narasimha Colony,**
**Shadnagar - 509 218, Dist., R.R., T.S.**

**BEFORE THE 1st ADDL MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, NELLORE A.P.**

**M.V.O.P. No. 146/2021**

1. Gundala Lalitha
2. Gundala Vidyadhar Reddy ...Claimants

Vs

1. Guntupalli Venkata Gandhi and 2 Others ...Respondents

**NOTICE TO 3rd RESPONDENT**

Jatoth Bichu (Driver of Lorry)
S/o. Jagaram
Residing at Bodakonda Village
Manchal Mandal, Ranga Reddy Dist. TS

పై నెంబరు కేసులో పిటీషనర్లు మీ మీద పై వాది కోర్టులో యాక్సిడెంటు నష్టపరిహారము కోరుచూ MVOP No. 146/2021 పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తేది: 06-12-2023న వాయిదా ఉన్నది. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

సం/- **వై. రమేష్** B.Com., BL
అడ్వకేటు
నెల్లూరు, ఏ.పి.
సెల్: 9347242899

**PUBLIC NOTICE**

It is hereby informed to the General Public that, my clients have entered into Agreement of Sale with **Sri.Srinivasa Rao Timmaraju, S/o Sri. Rama Rao Timmaraju, Rep by his GPA Holder Smt. Munugala Amrutha Reddy, W/o Sri. Munagala Sudhakar Reddy, in respect of Open Plot No.196, Category MIG, Phase-I, in Survey Nos.626/1, admeasuring 258 Square Yards or 216.00 Square Meters, situated at Shamshabad Ring Town Layout, Shamshabad Village and Municipality,** Shamshabad Mandal, RR District, TS and surrounded by following boundaries: North:9.00 meters wide road, South: Plot No.183 MIG, East: Plot No.197 MIG not in existence now affected in road widening of ORR service road of shamshabad ring town, and West: Plot No195 MIG thereby paid substantial amount to her for purchase of above said Property.

In this connection any person/s is / are having any kind of objection, interest, right, claim or title in any manner what soever in nature with regard to above mentioned property or transaction, they may contact in person along with all relevant papers to the undersigned, within Seven (7) days from the date of this publication, otherwise it is deemed that no one is having any objection or waived off their right / claim if any and my client will proceed with the sale transaction, thereafter no claim will be entertained in any circumstances.

Sd/- **SRIDHAR LENDALAY, P.MANJULA,** ADVOCATES
6-3-74, Balanagar, Hyd.– 42
Mobile: 98480-82044, Res.: 040- 40242044

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

యాచారం, నవంబర్ 14 : బైకు అదుపుతప్పి చెట్టును ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన యాచారం పోలీస్ స్టేషన్‌లోని తమ్మలోనిగూడ గేటు సమీపంలో మంగళవారం నాగార్జునసాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై జరిగింది. సీఐ సైదయ్య వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా పెద్దవూరకు చెందిన భవానీ ప్రసాద్ తన స్నేహితుడు రాజన్న సిరిసిల్లకు చెందిన కాదాసు సాగర్ హైదరాబాద్ నుంచి నాగార్జున సాగర్‌కు స్పోర్ట్స్ బైకుపై వెళ్తున్నారు. మండల పరిధిలోని తమ్మలోనిగూడ గేటు సమీపంలోకి రాగానే బైకు అదుపుతప్పడంతో బలంగా చెట్టుకు ఢీకొట్టారు. ప్రమాదంలో కాదాసు సాగర్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన భవానీ ప్రసాద్‌ను ప్రైవేటు అంబులెన్స్‌లో మాల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- మున్సిపాలిటీల్లో జోరుగా ప్రచారం



పెద్దఅంబర్‌పేట : కాలనీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 14: బీఆర్‌ఎస్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ 24వ వార్డు పరిధిలోని రవిశంకర్, వేంకటేశ్వర కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా కాలనీల ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించి, అభివృద్ధి చేసిన ఘనత తమకే దక్కుతుందని చెప్పారు. ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశామని, మరింత చేయాల్సి ఉన్నదని పేర్కొన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చెవుల హరిశంకర్, నాయకులు కళ్లెం ప్రభాకర్‌రెడ్డి, ఈదమ్మల బలరాం, వెంకటేశ్‌గౌడ్, బంగారు సురేశ్, పెద్దింటి శ్రీనివాస్‌రెడ్డి, పడమటి సుమన్ రెడ్డి, వివిధ కాలనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### గులాబీ జెండా ఎగరడం ఖాయం

తుర్కయంజాల్ : ప్రజలంతా బీఆర్‌ఎస్‌తోనే ఉన్నారని, ఇబ్రహీంపట్నం గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణ, బాబయ్య, విజయానంద్‌రెడ్డి, కొంతం యాదిరెడ్డి పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ ప్రచారం ఊపందుకున్నది. అన్ని వార్డుల్లోనూ గులాబీ పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతున్నారు. బీఆర్‌ఎస్ అమలు చేసిన సంక్షేమ ఫలాలను వివరిస్తున్నారు. మంగళవారం 13వ వార్డు పరిధిలోని ఇందు అరణ్య విల్లా గేటెడ్ కమ్యూనిటీలో మున్సిపాలిటీ పార్టీ మాజీ అధ్యక్షుడు అనంతుల వెంకటేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, రావుల గోపాల్‌గౌడ్, కౌన్సిలర్ పరశురాం నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



తుర్కయాంజాల్: ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



పెద్దఅంబర్‌పేట : ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# సీఎం సభకు తరలిన కార్యకర్తలు



యాచారం మండలం గున్‌గల్ గ్రామం నుంచి సీఎం సభకు బయలుదేరిన బీఆర్‌ఎస్ శ్రేణులు




తుర్కయాంజాల్ : సీఎం ప్రజా ఆశీర్వాద సభకు బయలుదేరిన బీఆర్‌ఎస్ నాయకులు



అబ్దుల్లాపూర్‌మెట్టు :ప్రజా ఆశీర్వాద సభకు తరలుతున్న అనాజ్‌పూర్ బీఆర్‌ఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 14 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ఇబ్రహీంపట్నం మండలంలోని 14గ్రామాలతో పాటు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ఇబ్రహీంపట్నం, ఖానాపూర్, సీతారాంపేట్, శేరిగూడ గ్రామాల నుంచి భారీగా బీఆర్‌ఎస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామం నుంచి మండలపరిషత్ ఉపాధ్యక్షుడు మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో డీసీఎంలు, జీపుల ద్వారా బీఆర్‌ఎస్ కార్యకర్తలను తరలించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సభ విజయవంతం చేసేందుకు ఎంపీపీ కృపేశ్, పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలి వెళ్లారు.

**యాచారం** : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మంగళవారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు, మహిళలు, యువకులతో బస్సులు, డీసీఎంలు, కూజర్లలో వందలాది మంది ప్రజలు జై తెలంగాణ అంటూ నినదిస్తూ, నృత్యాలు చేస్తూ సీఎం సభకు తరలివెళ్లారు. జడ్పీటీసీ జంగమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి, రాజు, తలారి మల్లేశ్, కారింగ్ యాదయ్య, మద్దెల శశికళ, జిల్లా రాములు, పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.

**తుర్కయంజాల్** :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మున్సిపాలిటీ నుంచి తరలి వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అబ్దుల్లాపూర్‌మెట్టు** : ప్రజా ఆశీర్వాద సభకు అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని గ్రామాల బీఆర్‌ఎస్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్పంచ్ కావలి రంగయ్య, మాజీ సర్పంచ్ సిలివేరు యాదయ్య, కావలి నర్సింహ, రాచపాక యాదగిరి, జంగమయ్య, కావలి శ్రీశైలం, తుమ్మలపల్లి భూపాల్‌రెడ్డి, దూసరి యాదయ్యగౌడ్, సాయబోని లక్ష్మీనారాయణ, సుర్వి రాజు, వెంకటేశ్, కృష్ణగౌడ్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



ఎలిమినేడు నుంచి వైస్‌ఎంపీపీ ఆధ్వర్యంలో సభకు బయలుదేరుతున్న నాయకులు